www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 27 జూన్ 2025
5
అన్నమయ్య



సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న టిటిడి చైర్మన్ నాయుడు

ప్రజాశక్తి-నందలూరు : శ్రీసౌమ్యనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను తన క్యాంపు కార్యా లయంలో టిటిడి అదనపు ఇఒతో కలిసి గురువారం టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 5 నుండి 13వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు జూలై 4వ తేదీ అంకురార్పణ జరుగనుందన్నారు. భక్తులకు స్వామివారి దర్శనం, తాగునీరు, ప్రసాదాలు అందచేయాలని కోరారు. జూలై 5న ఉదయం 10.30 నుండి 11.00 గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8 గంటలకు, రాత్రి 7 గంటలకు వాహనసేవలు జరుగుతాయి.



చినుకు రాలదు... విత్తనం పడదు

- పదును కోసం పసుపు రైతుల నిరీక్షణ
- పెట్టుబడి పెరగడం, మద్దతు ధరలు లేకపోవడంతో సాగు తగ్గే అవకాశం


కుందూ పరిధిలో పసుపు సాగు చేపడుతున్న రైతులు

ప్రజాశక్తి - చాపాడు

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంట పొలాలలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. దుక్కులు చేపట్టడం, సేంద్రీయ ఎరువును పంట పొలాలలో చల్లడం, కాలువలలో పూడికతీత వంటి పనుల్లో నిమగ్నమయ్యారు. పసుపు పంటను సాగు చేసేందుకు అదునుదాటుతున్న భూమి పదును కాకపోవడంతో రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. 15 రోజులుగా చినుకు పడకపోవడంతో పసుపు రైతుల్లో నిరీక్షణ అధికమైంది. విత్తనం, ఎరువులు సిద్ధం చేసుకుని వర్షం పడితే సాగుకు ఉపక్రమిం చుకో వాలని రైతులున్నారు. కొంతమంది రైతులు బోరు బావులు ఇతర నీటి వన రుల ద్వారా నీటిని పరుగుట్టి సాగు చేపడుతున్నారు. పసుపు పంట సాగు చేపట్టడానికి జూన్ చివరి వారమని రైతులు పేర్కొంటున్నారు. ఆలస్యమయ్యే కొద్దీ పంట దిగుబడి సరిగా రాదని, కలుపు అధికమవుతుందని రైతులు పేర్కొంటున్నారు.

పసుపు సాగు ప్రాముఖ్యత...

దేశంలోని ముఖ్యమైన వ్యవసాయ ఉత్పత్తుల్లో పసుపు ఒకటి. దేశీయ వినియోగంతో పాటు కొన్ని వేల టన్నులను విదేశాలకు ప్రతి సంవత్సరమూ ఎగుమతి చేయడంతో పాటు, మందుల తయారీలో, రంగులలో, సౌందర్య సాధనాలలో అధికంగా ఉపయోగిస్తారు. భారతీయ సంస్కృతిలో పసుపునకు మంచి స్థానం ఉంది. ప్రతి కార్యక్రమంలో పసుపును తప్పక వాడతారు. పసుపు సాగులో భారతదేశం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉంది. పసుపు ఉత్పత్తిలో 80 శాతం వరకు మన దేశానిదే. దేశీయ ఉత్పత్తిలో 40 శాతం వాటా మన ఆంధ్రప్రదేశ్‌ది. మన రాష్ట్రంలో గతంలో సుమారు 16,800 హెక్టార్లలో పసుపు సాగు చేస్తూ 146000 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించేవారు. అది కూడా కడప, గుంటూరు జిల్లాలో ముఖ్యంగా పసుపు సాగు సాగు చేసేవారు. కడప జిల్లాలోని 21 మండలాల్లో 2020-21లో 12500 ఎకరాల్లో రైతులు సాగు చేసేవారు. తరువాత సాగు క్రమంగా తగ్గుతూ వస్తోంది.

గతంలో సాగు వివరాలు...

కడప జిల్లా పరిధిలో పసుపు పంటను రైతులు అధికంగా సాగు చేపడతారు. ఇది ప్రతి ఏడాదీ తగ్గుతూ వస్తున్నది. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, సాగు ఖర్చులు పెరగడం, గిట్టుబాటు ధర సరిగా లేకపోవడం వంటి కారణాలు సాగు తగ్గడానికి కారణాలని తెలుస్తుంది. జిల్లా వ్యాప్తంగా గతంలో సాగు అయిన వివరాలను పరిశీలిస్తే.. మైదుకూరులో 670, దువ్వూరులో 490, చాపాడులో 283, ఖాజీపేటలో 520, బి.మఠంలో 78, సికెదిన్నెలో 413, పెండ్లిమర్రిలో 62, మైలవరంలో 175, జమ్మలమడుగులో 90, కాశినాయనలో 370, పోరుమామిళ్లలో 235, కలసపాడులో 75, ఒంటిమిట్టలో 210, సిద్ధవటంలో 330, నందలూరులో 156, చిట్వేలిలో 52, పుల్లంపేటలో 88, ఓబులవారిపల్లిలో 19, రాజంపేటలో 142, రైల్వేకోడూరులో 85, రాజుపాలెంలో 40 హెక్టార్లు సాగు అయ్యేది. ప్రతి ఏడాది సాగు ఖర్చులు పెరగడం, దిగుబడి తగ్గడంతో జిల్లాలో ఏటా వందల ఎకరాలు పసుపు సాగు తగ్గుతుంది. గత ఏడాది జిల్లా వ్యాప్తంగా 7వేల ఎకరాల్లో మాత్రమే పసుపు పంట సాగైంది. ముఖ్యంగా మైదుకూరు, దువ్వూరు, చాపాడు, ఖాజీపేట మండలంలో సాగుకు రైతులు అనాశక్తి చూపుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సిఎసిపి వారు పసుపు పంటకు కనీస మద్దతు ధర, గిట్టుబాటు ధర నిర్ణయించడం లేదు. జిల్లాలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో పసుపు పంటకు మార్కెట్ సౌకర్యం ఉంది. రాష్ట్రంలో మన జిల్లాతో పాటు దుగ్గిరాల మార్కెట్ యార్డులో అమ్మకాలు జరుపుతారు.ధరల నిర్ణయం పూర్తిగా వ్యాపారులదే. పసుపు గ్రేడింగ్ అధికారులు మాత్రం నామమాత్రంగా అందుబాటులో ఉంటున్నారు. సరైన గిట్టుబాటు ధరలు వచ్చేంతవరకు నిల్వ ఉంచుకునేందుకు నిల్వ సౌకర్యం అందుబాటులో లేదు.

నిలకడలేని గిట్టుబాటు ధరలు..

పసుపు పంట దిగుబడి చేతికి వచ్చిన సమయంలో ధరలు ఒక మాదిరిగా ఉంటూ, రైతులు అమ్మకానికి సిద్ధంగా ఉన్నప్పుడు మరో రకంగా ఉంటున్నాయి. గత మార్చి సీజన్‌లో ప్రారంభంలో పుట్టి పచ్చి పసుపు రూ. 4500 పలికింది. ఆ తర్వాత రూ. 6 వేల వరకు చేరి తిరిగి తగ్గుముఖం పట్టింది. ఉడికించిన వట్టి పసుపు ప్రారంభంలో రూ.9 వేలు ధర పలికి క్రమేపి పెరిగి రూ. 12వేల వరకు చేరుకుంది. ఆ తర్వాత తిరిగి తగ్గుముఖం పట్టి రూ. 10 వేలకు చేరుకుంది. ప్రస్తుతం విత్తన పసుపు పుట్టి రూ. 7వేలకు పైగా పలుకుతుంది. ప్రభుత్వం పసుపు పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తే సాగు మరింత పెరిగే అవకాశం కనిపిస్తుంది.

వర్షం కోసం ఎదురు చూస్తున్నాం..

రెండు ఎకరాలలో పసుపు పంట సాగు చేసేందుకు అవసరమైన ఎరువులు, విత్తన పసుపును సేకరించాను. పది రోజులుగా విత్తనాన్ని సాగు చేద్దాం అనకుంటే వర్షం పడలేదు. దీంతో భూమి పదును కాకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. మేఘాలు ఊరిస్తున్న చినుకు రాలడం లేదు. వారం పది రోజుల్లో వర్షం పడకపోతే సాగుకు ఆలస్యం అవుతుంది. దీంతో పసుపు పంట సాగు చేయడం ప్రశ్నార్థకమే. విత్తనపు పసుపు ధరలు మాత్రం ధరలు అమాంతం పెరిగాయి.



- వీరారెడ్డి, పసుపు రైతు, అల్లాడుపల్లి.

పసుపు సాగుకు పెట్టుబడి పెరుగుతుంది..

పసుపు పంట సాగు చేపట్టాలంటే ఖర్చులు అధికమవుతున్నాయి. సాగు సమయంలో విత్తనపు పసుపు ధరలు అమాంతం పెరు గుతున్నాయి. అమ్మకం చేపట్టేటప్పుడు పూర్తి రూ. 5వేలు ఉన్న పసుపు ప్రస్తుతం రూ.7 వేలకు పైగా పలుకుతున్నాయి. ప్రభుత్వం పసుపు సాగు చేసే రైతులకు ప్రోత్సాహకం అందివ్వడం లేదు. పసుపును గిట్టుబాటు ధర కేటాయించి ధరలు స్థిరంగా ఉండేలా చూడాలి. ఎకరాలో పసుపు పంట సాగు చేసేందుకు విత్తనం సేకరించి నిల్వ ఉంచాం.



- ప్రసాద్, పసుపు రైతు, సిద్దారెడ్డిపల్లె.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి


ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంత్రి, కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్పి వి.విద్యాసాగర్ నాయుడు గురువారం పట్టణంలో శివాలయం సర్కిల్ నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని శివాలయం సర్కిల్ నుండి నేతాజీ సర్కిల్ వరకూ (బంగ్లా) వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి అణుబాంబు కంటే శక్తివంతమైనదని ఇది భారతదేశంమే కాదు యావత్ ప్రపంచాన్ని పనికిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ అనే మహమ్మారిని మొక్కగా ఉన్నప్పుడే తుంచి వేసే ఉద్దేశంతో విద్యార్థులకు యువకులకు అవగాహన కల్పించి డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. డ్రగ్స్ బారినపడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదన్నారు. కొంతమంది విద్యార్థులు తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి జీవితం నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మాదకద్రవ్యాలు నియంత్రించడానికి గత సంవత్సర కాలం నుండి గట్టి చర్యలు చేపట్టిందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, మాదకద్రవ్యాలు వినియోగం, నియంత్రణ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ మండల పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు మీకు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియజేయాలని కోరారు. యువతీ యువకులు రక్తదానం, అవయవదానం, అన్నదానం తదితర మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, మంచి పనులను చేపట్టాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మనకు కనపడకుండా మన చుట్టూ చేరి మన కుటుంబాన్ని మన భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. ప్రభుత్వం ప్రత్యేకమైన ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. ఎస్పి విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకం రవాణా చేయడం ద్వారా కేసులు పడి తద్వారా ఉద్యోగాలకు అర్హత సాధించక వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణపై అందరి చేత ఎస్పి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్‌డిఒ, అటవీ, వైద్య, విద్య, డ్రగ్స్ కంట్రోల్, రాయచోటి తహశీల్దార్, వివిధ శాఖల అధికారులు, ఐటిఐ, పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

అంగన్వాడీల పోరాటాల ఫలితమే : సిఐటియు


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అంగన్వాడీల పోరాట ఫలితంగానే రాష్ట్రంలోని 6497 మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చడానికి కేబినేట్ ఆమోదం తెలిపారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మినీ అంగన్వాడీలతో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను గతంలో 42 రోజుల ఉధృత సమ్మెలో నాటి ప్రతిపక్షంగా హామీ ఇచ్చి నేడు మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా అంగీకారం తెలపడం అభినందనీయమని పేర్కొన్నారు. పోరాటాల ద్వారానే ఫలితాలు సాధించవచ్చని అంగన్వాడీలు నిరూపించారని చెప్పారు. ఏడేళ్ల నుంచి ధరలు 300 రెట్లు పెరగడం జీతాల పెంపుకు స్థాన చలనం లేకపోవడం అంగన్వాడీలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం కేబినెట్ నిర్ణయాన్ని కింది స్థాయి వరకు మినీ సెంటర్స్‌కు ఎలాంటి షరతులు లేకుండా త్వరతగతిన మెయిన్ కేంద్రాలుగా మార్చడంతో పాటు జీతాలు పెంచి అంగన్వాడీలకు ఉపశమనం కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గౌరవ వేతనం పొందే అంగన్వాడీలను ఆన్‌లైన్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపి అనేక సంక్షేమ పథకాలకు అనర్హులుగా చూపడాన్ని పరిస్కారం చేసి తల్లికి వందనం లాంటి పతకాలు వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు సిద్దమ్మ, విజయమ్మ మినీ అంగన్వాడీ వర్కర్లు అంజనమ్మ, నాగమణి, స్వర్ణ పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌ను రామ్‌దేవ్‌కు కట్టబెడితే పోరాటం : సిపిఎం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌ను రామ్‌దేవ్ బాబాకు కట్టబెడితే చూస్తూ ఊరుకునేది లేదని పోరాటం తప్పదని సిపిఎం అన్నమయ్య జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామ్‌దేవ్ బాబా మదనపల్లెకు వచ్చిన సందర్భంలో మదనపల్లె సబ్ కలెక్టర్‌తో పాటు అధికార గణమంతా స్వాగతం పలికిన తీరు ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ఏ అధికారిక హోదా లేని వ్యక్తికి అధికారులు స్వాగతం పలకడం విడ్డూరంగా ఉందన్నారు. రామ్‌దేవ్ బాబాకు రాష్ట్ర ప్రభుత్వం దాసోహం అయిన కారణంగానే అధికార గణమంతా స్వాగత ఏర్పాట్లలో నిమగ్న మయ్యారని విమర్శించాచారు. గతంలో హార్సిలీహిల్స్‌ని వైసిపి ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకించిన కూటమి ప్రభుత్వ పెద్దలు పతంజలి కార్పొరేట్ సంస్థకు అప్పగించడానికి అర్రులు సాచడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే హార్సిలీహిల్స్‌లో ఉన్న చిన్న చిన్న వ్యాపారస్తులు పతంజలి సంస్థ ప్రవేశంతో నిరాశ్రయులు కాక తప్పదన్నారు. కార్పొరేట్ సంస్థ కోసం వందలాది మంది చిన్నచిన్న వ్యాపారస్తులు, కార్మికులను రోడ్డున పడేయడాన్ని సిపిఎం సహించదని, అందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

ఎపిఎండిసి సిపిఒకి సమ్మె నోటీసు

ప్రజాశక్తి - ఓబులవారిపల్లె (పుల్లంపేట)

ఓబులవారిపల్లి మండలం ఎపిఎండిసిలో పనిచేస్తున్న అవుట్ సోర్స్, ట్రైనీ పోరాట యూనియన్, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు గురువారం జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్మికుల సంఘాల పిలుపుమేరకు సిపిఒ గోపినాథ్‌కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను మార్చడం అందులో సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును నిర్వీర్యం చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులకు అనుకూ లంగా కార్మికులకు వ్యతిరేకంగా పనిని ఎనిమిది గంటల నుంచి పది గంటలకు పెంచుతూ క్యాబినెట్ తీర్మానం చేయడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. కార్మికులను, ఉద్యోగులను బాని సలుగా మార్చి చట్టాలను రద్దు చేయాలని పాత చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్, ఎపిఎండిసి అవుట్ సోర్స్ ట్రైనింగ్ పోరాట యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేష్, కో-కన్వీనర్ అరుణావతి, ధనలక్ష్మి, మణి, హరిబాబు, రాజారెడ్డి, శివప్రసాద్, గంగాప్రసాద్, శేషు, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, తిమ్మయ్య పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఆర్‌జె

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో గుర్తుకురాని రైతులపై మాజీ మంత్రి పెద్దిరెడ్డికి అకస్మాత్తుగా ప్రేమ పుట్టు కొచ్చిందంటూ ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం రూ.3వేల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చి అమలుపరచలేదన్నారు. టమోటా, వరి ధరలు ఏపీలోనే దేశవ్యాప్తంగా తగ్గుముఖంగా ఉన్నాయని ఈ విషయాలను గ్రహించాలన్నారు. మామిడి రైతులను కూటమి ప్రభుత్వం కిలోకు రూ.4 ప్రోత్సాహకం అందిస్తోందని గుర్తుచేశారు. వరి, పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.


చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలుపుతున్న ఇంజినీరింగ్ కార్మికులు

చెవిలో పువ్వులు పెట్టుకుని కార్మికుల నిరసన

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన వేతనం మాదిరిగానే ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా 8వ రోజులో భాగంగా చెవిలో పువ్వు పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంపద సృష్టిస్తున్న కార్మికులైతే వారిని సంక్షేమ పథకాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ధరలు పెరిగిన నేపథ్యంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న విజన్ 2045తో లేబర్ కోడ్లు రద్దయి కార్మిక చట్టాలు నిర్వీర్యం చేసి కట్టు బానిసలుగా మార్చడం తప్ప కార్మికులకు ప్రయోజనాలు లేవన్నారు. కార్పొరేట్లకు లాభాలు చేకూర్చడం కోసమే లేబర్ కోట్లు తీసుకురావడం పని గంటలు పెంచడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ బకాయిలు వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. సమస్యలను పరిష్కారం కానిపక్షంలో సిఐటియు సంఘాలను కలుపుకొని, మేధావులు ప్రజలతో మమేకమై ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చంద్రశేఖర్ రమేష్ పాల్గొన్నారు.

శ్రీసాయి విద్యా సంస్థల అధినేతకు సిఎస్ఐ పురస్కారం

ప్రజాశక్తి - రాయచోటి : శ్రీసాయి విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.పి.వి. సుబ్బయ్య 2024-25 సంవత్సరానికి ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూటేషన్ ఇన్నోవేటివ్ రీసెర్చ్ అవార్డుకు ఎంపికయ్యార కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్లుగా పట్టణంలో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల, జూనియర్ కాలేజ్, ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించి, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత సేవల కోసం ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. ఇక ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు దేశ విదేశాలలో ప్రభుత్వ, ప్రయివేట్, సాఫ్ట్‌వేర్, వ్యాపార రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో ఉన్నారని వెల్లడించారు. సాంకేతిక విద్యా రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తించిన కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకట రమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, కె.పి.వి.సుబ్బయ్యకు అభినందనలు తెలియజేశారు.


పురస్కారం అందుకుంటున్న సుబ్బయ్య


మాట్లాడుతున్న డాక్టర్ రమేష్ బాబు

క్షయ నివారణకు ప్రత్యేక చర్యలు

- అదనపు డిఎంహెచ్ఒ రమేష్‌బాబు

ప్రజాశక్తి-మదనపల్లె: క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ రమేష్‌బాబు అన్నారు. గురువారం మదనపల్లెలో క్షయ నివారణ విభాగ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా టిబి, లెప్రసీ, ఎయిడ్స్ వంటి వ్యాధుల నివారణకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా అన్ని ఆరోగ్య సూచికలలో వంద శాతం లక్ష్యాలను చేరుకోవడం నా ధ్యేయమన్నారు. ఇంటెన్సిఫైడ్ టిబి కార్యక్రమం ప్రారంభం జూన్ నుంచి జిల్లాలో టిబి ఇంటెన్సిఫైడ్ కార్యక్రమం అమలులోకి తీసుకురావడం జరుగుతోందని తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో టిబి కేసులను త్వరగా గుర్తించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి టిబి లక్షణాలు కలిగిన వ్యక్తులను గుర్తించనున్నట్లు చెప్పారు. ధూమపానం, మద్యం సేవించే వ్యక్తులు, గతంలో టిబి వచ్చిన వారు, హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు, బిఎమ్ఐ 18 కన్నా తక్కువగా ఉన్నవారు, గర్భిణులు, డయాబెటిస్ ఉన్నవారి మధ్య లక్షణాలను పరిశీలించి, అవసరమైతే గళ్ల పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. పాజిటివ్ వచ్చినవారికి ఆరు నెలల ఉచిత చికిత్స అందించడమే కాకుండా, వారి ఖాతాలో నెలకు రూ.వెయ్యి చొప్పున డబ్బును జమ చేస్తామని పేర్కొన్నారు. ఎక్స్‌రే, పోషకా హార పంపిణీ గళ్లలో టిబి నిర్ధారణ కాకపోతే ఉచితంగా ఎక్స్‌రే సదుపాయాన్ని అందిస్తామని తెలిపారు. టిబి పేషంట్లకు పోషకాహారం అందించేందుకు దాతల సహకారంతో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామని చెప్పారు. ముందస్తు మైక్రో యాక్షన్ ప్లాన్ ఆధారంగా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో మదనపల్లి టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, క్షయ నివారణ ఉద్యోగులు దయాలన్, ప్రభాకర్, శాంతి, వనజ కుమారి, సుశీల, తరుణ్, సూపర్‌వైజర్లు విజయ కుమారి, బి.సి.రెడ్డెమ్మ, ఎఆర్‌టిసి సిబ్బంది పురుషోత్తం, భరత్, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి- రాయచోటి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నూతనంగా నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడలు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఋఖ్య అతిథిగా హాజరైన మంత్రిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి, ఉప ప్రిన్సిపల్ మునియా నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డిజిటల్ విద్యను ప్రోత్సహించడంలో ఇటువంటి ల్యాబ్‌లు విద్యార్థులకు మేలైన అవగాహననిస్తూ, భవిష్యత్‌లో ఉద్యోగావకాశాలను పొందేందుకు దోహదపడతాయని చెప్పారు. కళాశాల విద్యా ప్రమాణాలు మెరుగుపడటానికి ఇది ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ, నూతన కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.

మాజీ ఎమ్మెల్యేలు గడికోట, ఆర్‌ఆర్‌పై కేసు

- లక్కిరెడ్డిపల్లె ఎంపిపి సుదర్శన్‌రెడ్డి అరెస్టు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రాయచోటి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డితో సహా 17 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతల గ్రామం అగ్రహారానికి చెందిన మండ్ల లోకేష్ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు మేరకు 19 మందిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి సిఐ వరప్రసాద్, ఎస్ఐ రవీంద్రబాబు గురువారం తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసిపికి చెందిన నాయకులు గ్రామంలో నిర్వహించిన ప్రచారం సందర్భంగా బాణా సంచా పేల్చడంతో మండ్ల లోకేష్ కంటికి గాయాలు అయ్యాయని రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మరో 16 మందిపై ఫిర్యాదు చేశారు. ఏడాది గడుస్తున్న దీని గురించి ఎవరూ పట్టించుకోలేదని నాకు న్యాయం జరగడం లేదంటూ జాతీయ మానవ హక్కుల కమిషనర్‌కు లోకేష్ ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. ఎస్పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మల్లె రెడ్డయ్య, లోమడ జగన్మోహన్‌రెడ్డి, ఆవలకుంట వెంకటరమణ, దుద్దినకుంట విజయ భాస్కర్‌రెడ్డి, అరవ శివారెడ్డి, దియల సుబ్బయ్య, పోలిరెడ్డి సుబ్బారెడ్డి, కుడుముల కొండారెడ్డి, వాయల్‌పాటి వెంకటరమణ, వేముల శ్రీనివాసులు, అంబాబత్తైన రెడ్డయ్య, మండ్ల సుబ్బరాయుడు, రామ్మోహన్‌రెడ్డి, కె.వెంకటరామిరెడ్డి, లోమడ రామసుబ్బారెడ్డి, మండ్ల నాగరాజులపై కేసు నమోదు చేశామన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లెకు వెళ్లి ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అదుపులోకి తీసుకున్నామన్నారు. మిగతా వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. త్వరలో అరెస్టు చేస్తామన్నారు. సుదర్శన్‌రెడ్డిని విచారిస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రామ్మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కె.రామ్మోహన్ ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రామీణ సాక్షరత ట్రస్టు ద్వారా మల్లూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న బడిపిల్లలకు స్కూల్ బ్యాగులను వితరణగా అందజేశారు. మండ లంలో కోళ్లబైలు వెంకటేశ్వరపురం, అనపగుట్ట మున్సిపల్ స్కూల్, వాల్మీకి నగర్ స్కూల్, ఇందిరమ్మ కాలనీ, మదనపల్లె మాయా బజా రులో వివేకానంద మునిపల్ స్కూల్, కరబలకోట మండలం చేనేత నగర్ గురుకుల పాఠశాలలో స్కూల్ పిల్లలకు బాగ్స్ పంపిణీ చేప ట్టారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ వై.నాగవేణి, సూపర్ శ్వేత, రామమోహన్, వెంకటేష్, రామ్మోహన్, సి.రామకృష్ణ, కె.శ్రీనివాసులురెడ్డి, బి.జయరామ పాల్గొన్నారు.


విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న దాత



పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రచారం చేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నాదని నిమ్మనపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.భాస్కరన్ పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ నిమ్మనపల్లిలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణంలో ఉన్న ఎంపిపి పాఠశాల 2025-26 విద్యా సంవత్సరం నుంచి మోడల్ ప్రైమరీ స్కూల్‌గా మార్పు చేసినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు నాణ్యమైన విద్యతోపాటు, ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో నవోదయ ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి సబ్జెక్టుకు ఒక్కొక్క టీచర్‌ని ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. పాఠశాలలో దాదాపు 30 సంవత్సరాలు బోధనానుభవం గల ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని అన్నారు. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, బూట్లు, టెస్ట్ బుక్స్, నోటు పుస్తకాలు వంటి విద్యా సామగ్రిని అందిస్తున్నామన్నారు. మధ్యాహ్నం భోజనం ద్వారా సన్న బియ్యంతో వండినటువంటి పోషకాహారమైన భోజనం విద్యార్థులకు పెడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం యోగ ఆసనాలను ప్రతిరోజూ సాధన చేయిస్తున్నట్లు వివరించారు. ప్రయివేటు పాఠశాలల మోజులో పడి పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలను చదివించుకోవటానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండడం జరుగుతున్నాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి, స్వయంగా ఇంటింటా ప్రచారం చేస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్యను తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని వారి భవిష్యత్తుకు తోడ్పాటును అందించాలని కోరారు.

నేలమల్లేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.23 వేలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని తవళం గ్రామంలో వెలసిన శ్రీ నేలమల్లేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపును గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మదనపల్లి డివిజన్ పర్యవేక్షణాధికారి శశి కుమార్, ఆలయ ఇఒ మంజుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ఆలయ హుండీని లెక్కించినట్లు తెలిపారు. నాలుగు నెలలకు హుండీ ద్వారా రూ.23,648లు ఆదాయం వచ్చిందని అన్నారు. ఈ మొత్తాన్ని దేవాలయానికి సంబంధించిన ఇండియన్ బ్యాంక్ అకౌంట్, వాల్మీకి పురంలో జమచేసి, ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.రెడ్డప్ప, టిడిపి నాయకులు రాజన్న, మేష రామకృష్ణ, ఆలయ అర్చకులు శంకర స్వామి, లక్ష్మణ స్వామి, దేవాదా యశాఖ అటెండర్ మహేష్, భక్తులు పాల్గొన్నారు.



శ్రీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న చిట్లూరు గ్రామ యువకులు

వైసిపి పాలనలో యువతకు పెద్దపీట

ప్రజాశక్తి-రామాపురం

వైసిపి పాలనలో యువతకు పెద్దపీట వేశారని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పంచాయతీ ఎర్రంరెడ్డి గారిపల్లి తన స్వగృహంలో గురువార చిట్లూరు గ్రామ యువకుల ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఆశ, శ్వాస యువతేనని, పార్టీకి ఎళ్లవేళలా అండగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఏడాది గడిచి పోయినా సూపర్ సిక్స్ అమలు చేయలేదని విమర్శించారు. కూటమిమేనిఫెస్టో ప్రజల్లోకి తీసి వెళ్లి మహిళలకు సంక్షేమ పథకాలు చంద్రబాబుచేసిన మోసపూరిత హామీలను వివరించాలన్నారు. శ్రీకాంత్‌రెడ్డిని కలిసిన వారిలో చిట్లూరు మాజీ సర్పంచ్ మురళీ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి హరినాథ్‌రెడ్డి, వైసిపి పంచా యతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆదిరెడ్డి, అయోధ్యపురం పవన్ కుమార్‌రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ విభాగం మాజీ సభ్యుడు సగినాలా శివశంకర్, చిట్లూరు ఎస్‌సి సెల్ విభాగం నాయకులు పాల్గొన్నారు,

ఇసిఇలో 96.9 శాతం మార్కులు సాధించిన నిరుపమ

ప్రజాశక్తి-కలికిరి



కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న నిరుపమ 96.9శాతం మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకును సాధించింది. వాయల్పాడుకు చెందిన ఈ విద్యార్థిని కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో ఇసిఇ విభాగంలో 2021 ప్రవేశించి మొదటి సంవత్సరంలో 1000కి 957మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో 974, తృతీయ సంవత్సరంలో962, నాలుగో సంవత్సరంలో 965 మార్కులు సాధించి ఇంటర్న్‌షిప్‌లో 300 కు 299 మార్కులు సాధించి ఔరా అనిపించింది. ఇసిఇ విభాగంలో 4300కు గాను 4157 మార్కులు సాధించడం పట్ల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిన నిరుపమను ఆయన అభినందించి మిగిలిన విద్యార్థులు కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించి ఉత్తమ మార్కులు తేవడానికి కృషి చేయాలని సూచించారు. నిరపమ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

'మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనం'



మదనపల్లిలో ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే అందరి నినాదమని, డ్రగ్స్‌ను అంతం చేసేందుకు విద్యార్థులు నడుం బిగించాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సిఎస్‌ఐ జెసిఎం కమ్యూనిటీ హాల్‌లో డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, డిఎస్‌పి మహేంద్ర పాల్గొన్నారు. పట్టణానికి చెందిన వివిధ కళాశాల నుంచి సుమారు 5వేల మందికి పైగా విద్యార్థులు, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మహేంద్ర మాట్లాడుతూ ఎంతోమంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి కేసుల్లో ఇరుక్కుని, తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటూ, తల్లిదండ్రులకు కంటతడి తెప్పిస్తూ కుటుం బాలు వీధిన పడుతు న్నాయని అన్నారు. ఎక్కడైనా సరే డ్రగ్స్ సరఫరా జరుగుతున్నా, విక్రయాలు చేపడుతున్నా, డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 7995699097 కానీ, మదనపల్లె డిఎస్‌పి 9440796738 నెంబర్లకు కానీ వెంటనే సమాచారం అందించి డ్రగ్స్‌ను పూర్తిగా అంతం చేసేందుకు సహకరించాలన్నారు. అనంతరం స్థానిక మిషన్ కాంపౌండ్ నుంచి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంపై ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహన ర్యాలీ చేపట్టగా ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డిఎస్‌పి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ తాజ్ మస్రూర్, తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, పోర్డు సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ, ఎల్‌ఎంసి కాలేజ్ ప్రిన్సిపల్, పాస్టర్ రెవరెండ్ అబ్రహామ్, టూటౌన్ సిఐ రామచంద్ర, ఎస్‌ఐలు, ఎఎన్‌ఎం లు, ఆశాలు, ఆర్‌పిలు, అంగ న్వాడీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. **చిన్నమండెం :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి చిన్నమండెం బస్టాండ్ వరకు ముత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు. స్థానిక ఎంఇఒ నాయక్, పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సర్కిల్ నందు మనవహారంగా ఏర్పడి యాంటీ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. **నిమ్మనపల్లె:** తహసిల్దార్ తపస్విని, ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్, జడ్పీ హైస్కూల్ (తెలుగు) హెచ్‌ఎం అంజాద్‌అలీ ఖాన్‌తో పాటు ఎస్‌ఐ తిప్పేస్వామి అన్ని శాఖల అధికారులతో కలసి మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులతో, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో, మహిళా పోలీసులతో కలసి జూని యర్ కళాశాల నుంచి నిమ్మనపల్లి బస్టాండ్ కూడలి వరకు, జడ్‌పి హైస్కూల్ (తెలుగు) విద్యార్థులు జడ్పీ హైస్కూల్ నుంచి నిమ్మనపల్లి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిటి సిరాజుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీధర్, హెచ్‌ఎం అంజాద్ అలీ ఖాన్, ఉపాధ్యాయుల వెంకట గోపాల్, వీఆర్వోలు, మహిళా పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు. **వీరబల్లి :** మత్తు పదార్థాల వినియోగం వల్ల ఎంతోమంది జీవితాలు నాశనం అవుతున్నాయని టిడిపి మండల అధ్యక్షుడు బానుగోపాల్‌రాజు, తహసిల్దార్ ఖాజాబీ, ఎంపిడిఒ జవహ ర్‌బాబు, ఎస్‌ఐ నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి బస్టాండులో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మనిషా, ప్రధానోపాధ్యాయుడు రెడ్డయ్య ఎంఇఒ కృష్ణయ్య, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ అజంతుల్లా, సర్పంచ్ నాగార్జున చారి, నేతి రమేష్, అంగన్వాడి సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి:** మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి, ఎంపిడిఒ భానుమూర్తి రావు, తహశీల్దార్ పాములేటి, విద్యాధికారి ఆధ్వ ర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అంజలిదేవి, వైస్ ప్రిన్సిపల్ గులాబ్‌జాన్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. **పీలేరు:** పట్టణంలో రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్య వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక నష్టాలు, కుటుంబ ఎదుర్కొనే కష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీలేరు తహశీల్దార్ శివకుమార్, ఎంపిడిఒ శివశంకర్, డిప్యూటీ ఎంపిడిఒ లతీఫ్‌ఖాన్, సిఐ యుగంధర్, ఎస్‌ఐ లోకేష్, ఐసిడిఎస్ పీడీ, సిడిపిఒ రాజమ్మ, ఎంఇఒ-2 పద్మావతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి, టిడిపి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, పసుపులేటి లక్ష్మీకర పాల్గొన్నారు. **రామాపురం :** మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం ఆరోగ్యవంతంగా జీవి ద్దామని మండల అధికారులు తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపి డిఒ జాషువా ఎంఇఒ రామకృ ష్ణుడు, ఎంఇఒ2 జయచంద్ర, మండల వైద్యాధికారి వినోద్ కుమార్, ఎస్‌ఐ వెంకట సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు హుస్సేనమ్మ, సుజాత, ఉపాధిహామీ ఎపిఒ పెంచలయ్య, టిఎలు, విద్యార్థులు పాల్గొన్నారు.



రామాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పుల్లంపేట : మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, వాటిని వినియోగించడం, అక్రమంగా రవాణా చేయడం నేరమని మండల అభివృద్ధి అధికారి జయశ్రీ అన్నారు. మాదకద్రవ్యాల పై మండల సభా భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారెడ్డి, ఎస్‌ఐ శివకుమార్ మాదకద్రవ్యాలు వాటి దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. పుల్లంపేట నుంచి నాలుగు రోడ్ల కూడలివరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. **కలకడ:** మాదక ద్రవ్యాలకు యువత బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఎస్‌ఐ రామాంజనేయులు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయం నుంచి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ర్యాలీ నిర్వహించి మానవ హారం నిర్వహించారు. **సుండుపల్లి :** విలువైన ప్రాణాన్ని కాపాడు కుందాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల ప్రభుత్వ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుధాకర్ రెడ్డి, ఎంఇఒ రవీంద్ర నాయక్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** మండలంలోని అన్ని శాఖల అధి.కారులు, అంగన్వాడీ, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రభు త్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, సుంకు జూనియర్ కళాశాల విద్యార్థులు, సమగ్రశిక్ష, ఆశా కార్యకర్తలు, విద్యా ర్థులు పంచాయతీరాజ్, రెవిన్యూ, పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతిజ్ఞ చేయించారు. బి.కొత్తకోట పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జివి.పల్లవి, ఎంఇఒ రెడ్డిశేఖర్, ఎపిఒ ఆనంద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యమ్మ, ఆరోగ్య సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వీరబల్లి : మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న మండల అధికారులు, విద్యార్థులు

నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోండి



నిమ్మనపల్లి : గొర్రెల నట్టల నివారణ మందు తాపిస్తున్న డాక్టర్ నీరజ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

గొర్రెలు, మేకలు కలిగిన పాడి రైతులు నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ మదనపల్లి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ ఎన్.నీరజ అన్నారు. గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్‌తో కలసి పాల్గొని మందులను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా గొర్రెలు, మేకలు పలు రకాల వ్యాధుల బారిన పడడం వలన, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతుల బాధలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం మూగజీవాలలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ముందస్తుగా జూన్ నెల 26వ తేదీ నుంచి జూలై నెల 10వ తేదీ వరకు నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పశుసంవర్ధక శాఖ అధికారులు ముందస్తుగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. గురువారం రాచవేటివారిపల్లె గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను తాపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మందుల వలన గొర్రెలు, మేకలలోని నులిపురుగులు నశించి, గొర్రెలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. మండల వ్యాప్తంగా గొర్రెలు, మేకలు కలిగిన యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్, పశుసంవర్ధక శాఖ సహాయకులు భూదేవి, జాకీర్, పాడి రైతులు పాల్గొన్నారు. **వీరబల్లి:** నట్టల నివారణ మందుతో మూగజీవాల్లో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ గణేష్ పేర్కొన్నారు. మండలంలోని తాటిగుంటపల్లి పంచాయతీ పిచ్చిగుంట పల్లిలో 750 గొర్రెలకు,140 మేకలకు డాక్టర్ గణేష్, వెటర్నరీ అసిస్టెంట్ ఆంజనేయులు, నట్టల నివారణ మందు తాపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాలకు మేత లభ్యం కానప్పుడు, పోషకాల లోపం ఏర్పడినప్పుడు, వానకాలం, అనావృష్టి సందర్భాలు, అంటు వ్యాధులు ప్రబలిన సమయాల్లో ఈ పరాన్న జీవుల బెడద అధికంగా ఉంటుందని అన్నారు. నట్టలు జీవాల్లో పోషక పదార్థాలను, రక్తాన్ని స్వీకరించి రక్తహీనతకు గురిచేస్తాయని అన్నారు. తరచూ విరేచనాలు కావడం, ఆకలిలేమి, పొట్ట కిందికి జారి ఉండడం, దవడల మధ్య నీరు చేరడం తదితర లక్షణాలు కనిపిస్తాయి. ఎంత మేసినా జీవాలు బక్కచిక్కి అనారోగ్యం పాలవుతాయని అన్నారు. నట్టల నివారణ మందులను తప్పనిసరిగా క్రమపద్ధతిలో తాగించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, టిడిపి నాయకులు భాస్కర్‌రాజు, దుర్గం ఆంజనేయులు, ప్రజలు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** పశువులలో నట్టల నివారణకు రైతులు సహకరించాలని జూనియర్ వెటర్నరీ అధికారి ఎం.వరదయ్య కోరారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమాన్ని టిడిపి పార్లమెంట్ మహిళా అధ్యక్షులు అనసూయమ్మ పెద్ద కారంపల్లిలో ప్రారంభించారు. 1063 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తాపించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్రలు భాస్కర్, బాలాజీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు అల్పాహారం అందిస్తున్న రామాంజులు కుటుంబ సభ్యులు

సమాజసేవలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సమాజసేవలో అందరూ భాగస్వాములు కావాలని కూరపర్తి ఆశ్రమ వ్యవస్థాపకులు పద్మనాభరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన పేరంపల్లి రామాంజులు, విజయ దంపతుల కుమార్తె పేరంపల్లి గ్రీష్మశ్రీ జన్మదిన వేడుకలను గురువారం బసినికొండ వద్ద గల కూరపర్తి సాయి చైతన్య స్రవంతి ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ విద్యార్థుల సమక్షంలో జరిగాయికెక్ కట్ చేసి చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూరపర్తి ఆశ్రమ వ్యవస్థాపకులు పద్మనాభరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు ఉన్నదానిలో ఎంతోకొంత సమాజ సేవకు వినియోగించాలన్నారు. డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న రామాంజులు తన కుమార్తె పుట్టినరోజును ఆశ్రమ చిన్నారుల సమక్షంలో జరుపు కోవడం అభినందనీయమన్నారు. గ్రీష్మశ్రీ తండ్రి రామాంజులు మాట్లాడుతూ కూరపర్తి ఆశ్రమంలో విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విద్యనందిస్తూ, వారి ఆలనా పాలన చూస్తున్న పద్మనాభరెడ్డి సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో రమేష్, హేమలత పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట : మండలంలోని గోళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మానవత ఆధ్వర్యంలో జి.రామచమద్రారెడ్డి సౌజన్యంతో 2024-25సంవత్సరంలో పది ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి హేమలత రూ.3వేలు, ద్వితీయ సంజన రూ.2వేలు, తృతీయ బహుమతి గీతాంజలిరూ.1500 మొత్తం రూ.6500లను అందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరింత చక్కగా అభ్యసించి రాష్ట్రస్థాయిలో మండల ప్రతిష్టను పెంచాలని,తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమలో హెచ్.ఎం శాంతకుమారి, సర్పంచ్ అమరనాథరెడ్డి, మానవత ప్రతినిధులు ఎన్.కృష్ణారెడ్డి, దాత రామచంద్రారెడ్డి, మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.తానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

తెలుగు యువత అధ్యక్షులుగా రియాజ్

ప్రజాశక్తి-పీలేరు



మండల తెలుగు యువత అధ్యక్షులుగా నల్లారి రియాజ్ మూడో సారి ఎన్నికయ్యారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయనకు మూడోసారి ఈ పదవి దక్కింది. గురువారం ఆయన మాట్లాడుతూ నల్లారి కుటుంబానికి సన్నిహితుడిగా ఉంటూ, ప్రతి కార్యక్రమం లోనూ చురుగ్గా పాల్గొంటూ, మంచి గుర్తింపు పొందిన తనను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మూడోసారి తెలుగు యువత మండల అధ్యక్షులుగా ప్రకటించడం సంతోషంగా ఉందనాక్నరు. పార్టీకి కష్టకాలం లోనూ అండగా నిలబడి అప్పటి అధికార పార్టీకి ఎదురొడ్డి నిలిచిన కార్యకర్తలను గుర్తించి, తనకు బాధ్యతగల పదవి ఇచ్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువతను ముందుకు నడిపిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాలు కూటమి ప్రభుత్వం కైవసం చేసుకునేలా ఇప్పటి నుంచే క్రియాశీలంగా చేసి పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తామని అన్నారు.

మైదానంలో వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-నందలూరు



సమస్యలను ఎంపీకి వివరిస్తున్న యువకులు

నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధి లోని అరవప ల్లెలో ఉన్న నందలూరు జడ్‌పి హైస్కూల్ మైదానంలో వసతుల కొరతపై ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డిని అరవపల్లి గ్రౌండ్ యువకులు కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా జిల్లా పరిషత్ గ్రౌండ్ పరిసర ప్రాంతంలో బాలికల చేంజింగ్ రూమ్, బలహీనపడిన ప్రహరీ విషయంగా చాలా మారులు ప్రజాప్ర తినిధులకు, అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. రాజ్యసభ సభ్యుల జోక్యంతో మైదానంలోని సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు అరవపల్లి క్రికెట్ లీగ్ టీం సభ్యులు తెలిపారు. సమస్యలను సానుకూలంగా విన్న ఎంపీ వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎంపీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కార్యక్రమంలో వార్డు నెంబర్ అరుణ్ యాదవ్, హరి ప్రసాద్, హర్ష వర్ధన్, శాంత కుమార్, మహమ్మద్ ఫరూక్, కనకయ్య, జతిన్, జస్వంత్, ప్రవీణ్, వహాబ్, నితిన్ యువకులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- రూ.15 లక్షలు ఆస్తినష్టం

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని బండపల్లి పంచాయతీ వెంకటరెడ్డిగారిపల్లెలో నివాస మున్న రాంచెన్నారెడ్డి ఇంటి లో బుధవారం అర్ధ రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కాగా రూ.15 లక్షలు ఆస్తి నష్టం వాటి ల్లిం ది. బాధితుడు వివరాల మేరకు..విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో అర్ధరాత్రి ఇంటిలో మంటలు చెలరేగాయని, ఇల్లంతా మంటలు వ్యాపించి వస్తు సామగ్రి అంతా బూదిదపాలైందని అన్నారు. రెండు సోపాలు, 40 పట్టు చీరలు, బంగారు ఆభరణాలు, రూ.1.50 లక్షలు నగదు, డబుల్‌కాటన్ మంచాలు కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. లక్కిరెడ్డిపల్లి అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారని, అప్పటికే జరగవలసిన నష్టం జరిగి ందని బాధితులు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభసాటి

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలం పరిధిలోని బలిజపల్లి గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ 20 సెంట్ల భూమిలో మోడల్ విత్తనాలు వేసారు. ఈ మోడల్‌లో దుంప జాతి తీగజాతి, ఆకుకూరలు, మొక్కజొన్న, టమాటా, వంకాయ, చిక్కుడు, గోరుచిక్కుడు, జొన్నలు సహా 20 రకాల విత్తనాలను, బీజామృతంతో విత్తన శుద్ధిచేసి, ఘనజీవామృతంతో విత్తనాలను నాటారు. ఎటిఎం మోడల్ ద్వారా కలుపు నివారణ, నేల తేమ నిలుపుదల, 365 రోజులు పంట సాగు, జీవవైవిధ్యం పెరుగుదలతో పాటు నెలకు సగటున రూ.15వేలు ఆదాయం అందుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపి అధిక ఆదాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో వినీల, చంద్రశేఖర్, రెడ్డయ్య, చలపతినాయుడు, నాగరాజు పాల్గొన్నారు.

పశు వైద్యులు డాక్టర్ గణేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-వీరబల్లి

బదిలీపై వెళుతున్న వీరబల్లి పశు వైద్యాధికారి డాక్టర్ గణేష్‌ను గురువారం డిఎహెచ్‌ఒ డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై పూలమాల, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రాంతీయ పశు వైద్యశాల టి.సుండుపల్లిలో జరిగిన ఉద్యోగ బదిలీల భాగంగా డాక్టర్ గణేష్, డాక్టర్ రవి నారె, డాక్టర్ నాగరాజులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబల్లి మండలంలో పశువులకు మంచి వైద్యం చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా డిడి మాల కొండయ్య, ఎడి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎడి డాక్టర్ లోకేష్, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల్ మిత్రులు పాల్గొన్నారు.



డాక్టర్ గణేష్‌ను సన్మానిస్తున్న డిఎహెచ్‌ఒ గుణశేఖర్ పిళ్లై

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



హరీష్(ఫైల్ ఫొటో)

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా ఎస్‌ఐ చంద్రమోహన్ కథనం మేరకు.. బి.కొత్తకోట మండలం, గట్టు గ్రామం, పత్రవారిపల్లెకి చెందిన దార కృష్ణమూర్తి కుమారుడు డి.హరీష్(24) సొంత పనిపై పుంగనూరుకు ద్విచక్ర వాహనంలో వెళ్ళాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయల్దేరాడు. మార్గమధ్యంలోని మదనపల్లె మండలం, వలసపల్లె గ్రామం, బోయకొండ ఆర్చి వద్దకు రాగానే స్థానిక రామారావు కాలనీకి చెందిన యువకుడు స్వామినాథ్ బైక్ తో ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో హరీష్ తీవ్రంగా అక్కడిక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలతో బయటపడిన స్వామినాథ్ ను స్థానికులు 108లో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.